అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని మోత్కులకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన సభవాట్ సోమ్లా నాయక్(30) అనారోగ్యంతో మరణించారు.. మృతికి సోమ్లాకు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవినాయక్, రాజాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్, మంగ్యనాయక్, రాములు నాయక్, శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్, బాలునాయక్, ధర్మయ్య నాయక్, జైపాల్ నాయక్ మరియు తాండవాసులు యువసేన సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి: కలెక్టర్

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావాణి కొచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్,సీతారామారావు దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. భూ సమస్యల పై 07 ఫిర్యాదులు అందాయని, డిపిఒ, ఆర్ డబ్ల్యు ఓ, వెటర్నరీ, ఎంపీడీవో, ఏ డి ఎస్ఎల్ఆర్, డీఈవో, లేబర్ ఆఫీస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమేప్పుడో ?

- పారదర్శకంగా విద్యారంగానికి బడ్జెట్ కెటాయించాలి
- కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు
- డిస్‌మెటల్ చేసి పునర్నిణాం చేయాలి
- జూనియర్‌కళాశాలలో మధ్యహ్నా బోజనం ఏర్పాటు చేయాలి
- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి : విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యాసంస్థలు తిరిగి ప్రారంభం కోబోతున్నా...పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.అయితే పారదర్శకంగా విద్యారంగానికి నిధులు కేటాయించడం లేదు. కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న పాఠశాల భవనాలను డిస్‌మెటల్ చేసి కొత్తవాటిని నిర్మించి ఇవ్వాలి. ముఖ్యంగా జూనియర్ కళాశాలలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 583 పాఠశాలలు ఉన్నాయి. డిగ్రీ కళాశాలలు నాలుగు ఉన్నాయి. మన ఊరు మన బడిలో 270 పాఠశాలలు ఎంపికు అయ్యాయి. అయినా.. ఏ ఒక పాఠశాలలో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలేదు.జూనియర్ కళాశాలలకు సింబందించి వసతులతో పాటు సిబ్బంది లేక విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కాలేక పోతున్నారు. డిగ్రీ కళాశాలలకు సంబందించి దోస్త్ అలాట్‌మెంటు పేరుతో డిగ్రీ చదవాలంటేనే



ఆత్మకురు పాఠశాలలో పనులు .. (ఫైల్ ఫోటో్స్)

బయపడుతున్నారు. కళాశాలలో స్కాలర్‌షిప్పులు అందక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువును మధ్యలోనే వదలుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 7200 కోట్ల రూపాయలను బకాయిలు ఉన్నాయి. మన రూ. 50 కోట్లు రియంబర్సుమెంటు రావాల్సింది. అయినా..పాలకులు ఆవిషయం పట్ల ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. డిగ్రీ కళాశాలలో ఐదు ఏళ్ల నుండి ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడం లేదు.ప్రభుత్వ ఎస్ఎంఎస్ హస్టల్‌లో మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారం అందడం లేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం మెస్ కాస్మోటిక్ పెంచుతామని చెప్పింది కాని అమలు చేయలేదు. చాలా మంద విద్యార్థులు హస్టల్‌లో ఉండటానికి వెనకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నాం. లేనిచో విద్యార్థుల చేత రాష్ట్ర ప్రభుత్వ పాలన స్తంబింప చేస్తామని నాయకులు తెలిపారు.



అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

అమ్మ ఆదర్శ పాఠశాలుగా గుర్తించిన పాఠశాలలో జరుగుతున్న మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని షా బజార్ ఉన్నత పాఠశాల, రాజేంద్ర నగర్ ప్రాథమిక పాఠశాల, గాంధీ రోడ్ ఉన్నత పాఠశాల, కొన పాలమూరు ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల లో జరుగు తున్న పనులను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా కొన్నింటిని గుర్తించి ఆయా పాఠశాలల్లో అన్నిరకాల మౌళిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అమ్మ ఆదర్శ పాఠశాలుగా గుర్తించిన ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, అవసరమైన మేరకు తరగతి గదులు నిర్మాణాలు, భవన రిపేరు చేయడం, పాఠశాల భవనానికి రంగులు వేయడం, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని అన్ని విధాలా అమ్మ ఆదర్శ పాఠశాలను దేశంలోనే ఆదర్శంగా నిలిచే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ ముస్తాక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బెంజిమన్, బస్వరాజు, ఎఇ హరికృష్ణ,ఎఇఇ వైష్ణవి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పై ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతిపై ప్రజలెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం గృహ జ్యోతి అమలుపై ఎస్ఇ పివి రమేష్ తో ఈరోజు విద్యుత్ కార్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ వల్లనే ఈ పథకం ఆలస్యం అయిందని ఆయన చెప్పారు. ఎస్ఈ రమేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 98 వేల వినియోగదారులు ఈ పథకాన్ని పొందుచున్నారని, ఇంకా ఇప్పటివరకు ఈ పథకం అమలు కానివారు గృహ జ్యోతి కోసం మున్సిపల్ కార్యాలయంలో ఆధార్‌కార్డు రేషన్ కార్డుతో విద్యుత్ వినియోగదారుడి నెంబర్‌తో అనుసంధానం చేయాలని ఆయన వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్ఇ పివి రమేష్, డీఇ చంద్రమౌళి, ఎఇ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ బాధితులకు ఆర్థిక సాయం అందించండి

నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఆర్థిక సాయం అందించాలని, హత్యలకు గురైన కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కుల దూషణ లు, దాడులు హత్యలు, అత్యాచారాలకు, గురి అయిన ఎస్సీ ఎస్టీ బాధితులకు 45 రోజుల్లో ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కానీ 2022 సంవత్సరం నుంచి బాధితులకు ఆర్థిక సాయం అందడం లేదని తెలిపారు. హత్యలు అత్యా చారాలకు గురి. అయిన కుటుంబాలలో సకాలంలో ఆర్థిక సాయం అందిస్తే ఆ కుటుంబాలకు, కొంత ఉపశమనం కలుగుతుంది. సంవత్సరాలతరబడి కాళ్లకు తిరిగిన బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించడంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. వచ్చినా డబ్బులను సకాలంలో బాధితులకు అందించడంలో సెక్షన్ అధికారులు సకాలంలో స్పందించడం లేదన్నారు.. 2022 నుంచి హత్య గురైన వాళ్లకు ఉద్యోగ అవకాశాలు రాక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని,. కలెక్టర్ జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు..వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు వెంకటేష్, అంజయ్య తదితరులు ఉన్నారు



నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎన్‌టిఏ సంస్థను రద్దు చేసి నీట్ రీఎగ్జామ్ నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకల పై సమగ్ర విచారణ జరిపించి,నీట్ తిరిగి పరీక్ష నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నిరసన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 14న నీట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పి. అంతకన్నా ముందే జూన్ 4వ తేదీన విడుదల చేశారన్నారు. ఒక దిక్కు దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఉండటంతో, అందులోనే నీట్ ఫలితాలు విడుదల చేయడం సరైన పద్ధతి కాదన్నారు. విద్యార్థులను మోసం చేశారని అన్నారు. చాలామంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కష్టపడి లక్షల రూపాయల ఖర్చుపెట్టి చదువుతున్న ర్యాంక్ లు రలేకపోతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా 67 మందికి 720 మా ర్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి ర్యాంకు రావడం అలాగే అందులో 10మంది విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుండి ఉండటం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా తీవ్రమైన అనుమానాలకు దారితీసిందన్నారు.గత సంవత్సరం ఇద్దరికీ అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు రాగ ఈ సారి దేశవ్యాప్తంగా ఎలా వచ్చాయని అన్నారు. న్యాయ బద్ధమైన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో నిస్పాక్షికంగా విచారణ ఉండాలన్నారు. ఎవరైతే విచారణలో దోషులుగా తేలుతారో వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వెంటనే నీట్ 2024 పరీక్షను మళ్ళీ నిర్వహించాలని కోరారు. సక్రమంగా ఏ పరీక్షను కూడా నిర్వహించలేనటువంటి వ్యవస్థను ను రద్దు చేయాలని అన్నారు. నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షులు నందు శ్రీనాథ్ ,నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయానికి బడ్జెట్‌లో నిధులు అధికంగా కేటాయించాలి

- సీపీఐ(ఎం)వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- వరి విత్తన రాయితీ కొనసాగించాలి
- కేంద్రం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వచ్చే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని,వరివిత్తన రాయితీ కొనసాగించాలని సీపీఐ(ఎం)వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ ఒక ప్రకటనలో తెలిపారు. సాగుకు పెట్టే ఖర్చు దండగ అన్న రీతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2014లో జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ముందు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను మరిచిపోయారని ఆయన అన్నారు. కేంద్రం బడ్జెట్ పెంచడం ద్వారా రాష్ట్రాలకు చేయూత అందివ్వాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా సహకరించకపోతే రైతులు నిలదొక్కు కోవడంయ కష్టమన్నారు. రుణాలు సకాలంలో రద్దు చేయకపోవడం వల్ల రీషెడ్యూల్ ఆగిరైతులకు పంట సహాయం కష్టంగా మారిందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా హామీలను నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు.

ఐఐటి అందరి ద్రాక్ష కాకూడదని రిషి కళాశాల ఏర్పాటు

హైదరాబాద్ వంటి మహా నగరాలలో ఐఐటి వంటి చదువులు సామాన్యులు కొనసాగించడం మహాకష్టం.అతి తక్కువ ఖర్చు ఉన్నతమైన విద్య అందించి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ వంటి జిల్లా కేంద్రంలో రిషి కళాశాల ఏర్పాటు చేశాం.ఇప్పటికే ఉన్నతమైన లక్ష్యాన్ని సాధిస్తూ వస్తున్నాం. 2016లో రిషి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ స్థాపించి 650 మెడికల్ సీట్లను సాధించి విద్యార్థులు తమ సత్తా చాటారు. 25 మందికి ఐఐటీ సీట్లు నీట్‌లో 130 మందికి సీటు లభించాయి.టాప్‌టెన్‌లో 250కి పైగా సీట్లు సంపాదించి జిల్లా కేంద్రంలోని ఉత్తమ విద్యా బోధన కేంద్రంగా గుర్తింపు తీసుకొచ్చామని మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకళ వెంకట్ అన్నారు. పాఠశాలలు జూనియర్ కళాశాలలు రేపు పునః ప్రారంభిస్తున్న సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

- చదువు కార్పొరేట్ స్థాయిలో ఫీజులు సామాన్యులకు అందుబాటులో.
- ఉత్తమ ఫలితాలే పారదర్శకతకు గీటురాయి..
- విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం
- మహబూబ్ నగర్ రిషి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకళ వెంకట్



నవతెలంగాణ : మీరు విద్యాసంస్థల ఏర్పాటుకు గల కారణాలు ఏమిటి ?

చంద్రకళ : ఈ ప్రాంతంలో కార్పొరేట్ కళాశాలలు ఉన్నప్పటికీ సాధారణ కుటుంబాలు పేదవిద్యార్థులు చదువుకునే స్థాయిలో ఉన్నత విద్య అందకపోవడం మమ్ములను బాధించింది. చదువుకోవాలని తపన ఉన్నవారికి ఉన్నత విద్య అందించలేకపోతున్నామన్న లోటు స్పష్టంగా కనిపించింది. అందుకే క్షణం ఆలోచన చేయకుండా రిషి విద్యాసంస్థను 2016లో ఏర్పాటు చేశాం. అప్పటినుండి అంచలంచెలుగా విద్యాసంస్థను విస్తరిస్తూ మెడిసిన్ ఐఐటి వంటి ఉన్నత చదువులలో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేశాం.

నవతెలంగాణ : రిషి విద్యాసంస్థను ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు మీరు సాధించిన కృషి ఏమిటి ?

చంద్రకళ : 2016 రిషి విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఉన్నత విద్యను ఇంటర్ బోధనను అతి సునాయాసంగా విద్యార్థులకు అందజేస్తున్నాం. మేము చేసిన కృషిలో భాగమే 650 మంది విద్యార్థులకు మెడిసిన్ లో సీటు సంపాదించేలా కృషి చేశాం.2022లో జేఈఈ మొదలుపెట్టి 25 మందికి ఐఐటి సీట్లు సంపాదించి పెట్టాం. నీట్‌లో 130 మందికి వచ్చింది. టాప్‌టెన్ లో 250 విద్యార్థులకు పైగా సీట్లు సంపాదించారు. ఇదంతా రిషి విద్యాసంస్థ జూనియర్ కళాశాలలో మా సిబ్బంది చేసిన విశేష కృషి వల్లనే ఉన్నత శిఖరాలకు విద్యార్థులను చేర్చగలిగాం.

నవతెలంగాణ : ఉన్నత ఫలితాలతో మీరు ఎలాంటి అనుభూతిని పొందుతున్నారు ?

చంద్రకళ : మా సంస్థ సాధించిన ఫలితాలు వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంసలు మమ్ములను సంతోషం కలిగించేలా చేస్తున్నాయి. ఉన్నత చదువుల కోసం ఐఐటీ లాంటి శిక్షణ కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేస్తున్నాం. మా పిల్లల భవిష్యత్తు ఏమిటి అనే ఆందోళన లేకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం పునాదులు వేస్తున్నాం. తమ బిడ్డలను ఉన్నత స్థాయిలో చేర్చాలనే ఆలోచనతో లక్షలు ఖర్చు చేస్తున్నారు. అయినా లక్ష్యం నెరవేరడం లేదు.అందుకే అతి తక్కువ ఖర్చుతో ఉన్నత ప్రమాణాలు కలిగిన శిఖరాగ్రం చేరేలా కృషి చేస్తున్నాం. అయినా బయటి ప్రపంచంలో కొందరు లక్షల ఖర్చు చేసి తమ పిల్లలు ప్రయోజకులు కావడం లేదని ఆందోళన నుండి ఉపశమనం కలిగేలా మా విద్యాసంస్థను నడుపుతున్నాం.

నవతెలంగాణ : నిష్ణాతులైన బోధన సిబ్బంది మీ దగ్గర ఉన్నారా ?

చంద్రకళ: మా దగ్గర ఉన్నత ప్రమాణాలు కలిగిన బోధనా సిబ్బంది ఉన్నారు. సభ్య సమాజంలో గౌరవం వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో వీరిది అందేవేసిన చెయ్యి. విద్యార్థులు చదివి ఉన్నత శిఖరాలకు చేరితే మాకు సంతోషమేగాక మా కళాశాలకు గౌరవం దక్కుతుంది. మా రిషి విద్యాసంస్థలో చదివి బయటకు వెళితే వారు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తున్నారు. ఈ సంతోషం చాలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రిషి విద్యా సంస్థ ఉన్నత ప్రమాణాలు కలిగిన బోధన చేస్తుందని చెప్పడానికి. విజయవాడ, గుంటూరు వంటి మహానగరాలకు వెళ్లాల్సిన దుస్థితి లేదు. హైదరాబాద్ చదువుకు ఎక్కడ తీసిపోని విధంగా ఇక్కడ బోధన చేస్తున్నాం.

నవతెలంగాణ : మీ దగ్గర ఉన్న గ్రూపులు ఏమిటి ?

చంద్రకళ : మా దగ్గర ఎంపీసీ బైపీసీ గ్రూపులున్నాయి. పోయిన సంవత్సరం మొత్తం విద్యార్థులు 900 మంది ఉంటే అందులో 600 మంది బైపిసి ఉంటే అందులో 165 మంది మెడికల్ సీట్లు సాధించారు. 300 మంది ఎంపీసీ చేస్తే 118 మంది నీట్ లో సీట్లు సాధించారు. ఉత్తమ ఫలితాలు వస్తే మాకు సామాజిక బాధ్యత ఇంకా పెరుగుతుంది. గతం కంటే రెట్టింపు కృషిచేసి మరిన్ని విజయాలు సాధించడానికి పనిచేస్తాం.

నవతెలంగాణ : మీకు స్ఫూర్తి ఎవరు ?

చంద్రకళ : ఉమ్మడి రాష్ట్రంలో అక్షర పిపాసి చుక్క రామయ్య సీనియర్ జర్నలిస్టు రామోజీరావు నాకు ఆదర్శం. ఒకరు మీడియాలో సమాజాన్ని చైతన్యం చేస్తే మరొకరు విద్యాసంస్థల్లో ఉన్నత ప్రమాణాలను అందించిన వ్యక్తులు అందుకే వారు నాకు ఆదర్శంగా మలుచుకున్నాను.విద్యఅందని ద్రాక్ష కాకూడదనే ఇక్కడ చుక్కారామయ్య విద్యాసంస్థలను నెలకొల్పాడు. అతని స్ఫూర్తితోనే మేము మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రిషి విద్యాలయాన్ని స్థాపించాము.

నవతెలంగాణ : మీ అభిరుచి ఏమిటి ?

చంద్రకళ : నాకు ప్రత్యేకమైన అభిరుచులంటూ ఏమీ లేవు. చిన్నప్పుడు సెటిల్ ఆడే వాళ్ళం. పాత సినిమాలు సీతారాముడు పాత పాటలు అంటే ఇష్టం. మంత్రాలయం ప్రతి ఏటా వెళ్తుంటాం. శాఖాహార భోజనం అంటే ఇష్టం తెల్లటి రంగు సామాజిక స్పృహ ఉండడం ఇష్టపడతాను.

నవతెలంగాణ : మీరు విద్యార్థులు తల్లిదండ్రులకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

చంద్రకళ : విద్యార్థులు తల్లిదండ్రులు రంగుల కల వంటి కార్పొరేట్ సంస్థల వైపు కాకుండా నిజంగా విద్యార్థుల క్వాలిటీ గురించి పని చేస్తున్న కళాశాలలు ఏవో గుర్తించాలి. కార్పొరేట్ కళాశాలలో కాకపోయినప్పటికీ కార్పొరేట్ స్థాయిలో ఫలితాలు అందిస్తున్న సంస్థలను ఆదరించాలి. దగ్గరుండి పరిశీలించి సేవా దృక్పథం సామాజిక స్పృహ ఉన్న విద్యాసంస్థలను ఆదరించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించడానికి సహకరించాలని కోరుతున్నాం.



ఇంటర్మీడియట్ అధికారుల పై గిరిజన విద్యార్థి ఫిర్యాదు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ఐడిఓసిలో నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి బంజారా గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ప్రాథమిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని కొత్తకోట మండలం పరిధిలో శ్రీనిధి గ్లోబల్ స్కూలు పెట్రోల్ బంకు 50 అడుగుల దూరంలో ఉందని వైన్ షాప్ కు 20 అడుగుల దూరంలో ఉన్న పాఠశాలలకు అనుమతి ఇచ్చారని అదేవిధంగా వనపర్తి పట్టణంలో మాంసం హై స్కూల్ 2019లో వచ్చిన రిజల్టు 2024 ఫ్లెక్సీలు వేస్తూ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు అన్యాయం జరిగిందని వారు అన్నారు దీనిపై స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి మొత్తం ఎనిమిది ఫిర్యాదులు అందాయని అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు మూడు భార్యాభర్తల ఫిర్యాదులు ఒకటి, భూతగాదా ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు

సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు గా నియమించాలి



నవ తెలంగాణ - వీపనగండ్ల

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ హైదరాబాదులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరు కావడం అయ్యారు. వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లాలో నెలకొన్న ఉపాధి కూలీల సమస్యలు, సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు నియమించాలని , గత ప్రభుత్వంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తోపాటు వనపర్తి ,నాగర్ కర్నూల్ 253 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గ్రామపంచాయతీలు, ఖాళీలు ఏర్పడిన పాత గ్రామపంచాయతీ లలో పనులు చేయిస్తున్న అందరిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామకం చేయాలని డిమాండ్ చేశారు, నియామకమైన వారికి నెలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించాలని గత ప్రభుత్వానికి అనేక రకాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహించి సమస్యలు విన్నవించిన పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాల నాయకులు వెంకటేష్,రాజు,పరశురాములు,శ్రీనివాసులు,గౌతమ్ పాల్గొన్నారు

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రెండు నెలల నుండి 8 నెలల వరకు పెండింగ్ ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలను వెంటనే చెల్లించాలని సోమవారం నాడు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియూ జిల్లా కోశాధికారి సిరాజు జీపి వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎదుట్ల కురుమయ్య, బోయినపల్లి గణేష్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వతిలాగా కరిగించుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారన్నారు గ్రామపంచాయతీ వర్కర్స్ కు నెలల తరబడి పెండింగ్ ఉన్న జీతాలు రాకుంటే ఏం తిని బతకాలి ఎలా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధులనుంచైనా వెంటనే జీతాలు ప్రతినెల చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. లేదంటే రానున్న వర్షాకాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని వారన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో జీపి జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బయ్య సహాయ కార్యదర్శి గట్టమ్మ నాయకులు బుజ్జన్న పెంటయ్య రామచంద్రయ్య రాములు భీష్మచారి స్వామి చంద్రయ్య నాగమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర సదస్సుకు తరలిన నాయకులు



నవతెలంగాణ - అమరచింత

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ ఉపాధి హామీ ఉపాధి కూలీల సమస్యలపై జరుగుతున్న సదస్సుకు సోమవారం అమరచింత మండల కేంద్రం నుంచి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టం ద్వారా పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి 600 రూపాయల ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు. అజయ్, నాయకులు శంకర్, పోలన్న, రవి, బుచ్చన్న, విజయ్, ఇమ్మానియేల్, నిశాంత్ తదితరులు తరలి వెళ్లారు.

ఇంటి బేస్మెంట్ నిర్మాణాన్ని ఆపాలని ఫిర్యాదు

నవతెలంగాణ - అమరచింత



అమరచింత మున్సిపాలిటీ లోని ఎనిమిదో వార్డులో ఇంటి బేస్మెంటు నిర్మాణమును ఆపివేయాలని సోమవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాల యం లో కమిషనర్‌కు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.ఎనిమిదవ వార్డులోని రోడ్డు ప్రక్కన ఉన్న కరెంటు స్తంభాన్ని లోపలికి వేసుకొని రెండో వార్డు కౌన్సిలర్ మంగ లావణ్య అక్రమంగా బేస్మెంట్ను నిర్మాణం చేయుటకు పనులను చేపట్టిందని కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ కార్యాలయ అధికారులు వెంటనే ఆ కాలనీలో చేస్తున్న నిర్మాణ పనులను ఆపివేయాలని కౌన్సిలర్ కు హెచ్చరించారు.అధికారులతో కౌన్సిలర్ మంగ లావణ్య వాగ్వివాదానికి దిగింది. పురపాలక సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య వెంటనే ఆ నిర్మాణ పనులను ఆపివేయాలని, అక్రమంగా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణ పనులను చేపట్టారని కౌన్సిలర్ కు తెలియజేశారు. ఇంటి బేస్మెంట్ లోపల కరెంటు స్తంభం ఉన్న నిర్మాణ పనులను చేస్తున్న అధికారులు ఆపివేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది ప్రభాకర్, చిన్నకాలనీ వాసులు తాజుద్దీన్, ఖాజా మైనుద్దీన్, అబ్దుల్ ఖదీర్, హుస్సేన్, రుక్మద్దీన్ తదితరులు ఉన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే ‘ ప్రజావాణి ’

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా లో ప్రజావాణి కార్యక్రమం చాలా క్రమ పద్ధతిలో జరుగుతుందని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు సోమవారం నాడు ఐడిఓసి ప్రజావాణి హాల్లో నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆకస్మాత్తుగా హాజరై పరిశీలించారు ప్రతి మంగళవారం శుక్రవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో జరిగే రాష్ట్ర ప్రజావాణి విభాగానికి ఇంచార్జి మన జిల్లాలో ఏ విధంగా జరుగుతుందో పరిశీలించి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పౌర్ణమి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నుండి ఫిర్యాదులను ఏ విధంగా స్వీకరిస్తున్నారు వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఆయన గమనించారు ఫిర్యాదు దరుల సమస్యలను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పరిశీలించి అక్కడ ఉన్నటువంటి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వెబ్ కాన్ఫరెన్స్ లో ఉన్న మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తూ కంప్యూటర్లో ఆన్లైన్ చేయడం ఆయన స్వయంగా చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరం ఆయన హైదరాబాద్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి రేపటి నుండి ఈ పద్ధతిని అనుసరిస్తామన్నారు. తక్షణం



పరిష్కరించవలసినటువంటి ఫిర్యాదులను నేరుగా తనకు పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు ప్రజల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని విద్య వైద్యం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు పాఠశాలల పున ప్రారంభం ఘనంగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలలో మామిడి ఆకు తోరణాలు కొబ్బరి మట్టలు కట్టి పండుగ వాతావరణం కల్పించాలని ఆయన సూచించారు ఇప్పటికే పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి చేయడం జరిగిందని వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బందిని నియమించడంపై రాష్ట్రస్థాయిలో ప్రణాళికలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మధ్యమం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి కావలసినటువంటి విత్తనాలు ఎరువుల కొరత లేదని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని వారికి ఆయన భరోసా కల్పించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా కాలువల పరిశీలన చేయించాలని ఎక్కడైనా పూడికతీత లేదా మరమ్మతులు లాంట వి అవసరం అయితే వాటిని త్వరగా చేయించాలని ఆయన సూచించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని పాఠశాలల పున ప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు పూర్తి అయ్యాయని పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు ఉన్నాయని నకిలీ విత్తనాలను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు అందాయని వీటిని స్వర్ణ పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ల సర్వే గ్రామ స్థాయిలో చేపడుతున్న ఇంటింటి నల్ల కనెక్షన్ సమస్యలపై సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రోజువారి నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆయన ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ఉన్నారు

నిరుద్యోగులకు ఉపాధి చూపండి

- నిరుద్యోగ సమస్యల సాధన కోసం యువత ఉద్యమించండి
- డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

నవ తెలంగాణ - పానగల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉపాధి చూపించి విద్య వైద్యం మౌలిక వసతులను కల్పించాలని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్రతిరంగంలో యువత ఉపాధి చూపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు నిరుద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాల సాధనకై ఉద్యమించాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు



పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో జూన్ 10, 11, తేదీ లో జరుగుతున్న డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా శిక్షణ

తరగతులను ముఖ్య అతిథులుగా హాజరై ఈ తరగతులను ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యో సమస్యల పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు విఫలమైందన్నారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక వివిధ పనులు లో పనిచేస్తున్నారన్నారు వేల పోస్టులు ఖాళీ ఉన్నప్పటికీ రెండు ప్రభుత్వాలు భర్తీ చేయకుండా కాలయాపనం చేస్తుందన్నారు.

నిరుద్యో సమస్యలు పెరిగిపోయి యువతి యువకులు ఉద్యోగాలు అవకాశాలు లేక ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని గుర్తు చేశారు బీజేపీ మూడోసారి అధికారం వచ్చినప్పటికీ నిరుద్యో సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు సంవత్సరానికి రెండు కోట్లు విద్య అవకాశాలు కల్పిస్తా ఉన్న మోడీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదన్నారు కులం మతం పేరుతో చిచ్చుపెట్టి దేశాన్ని నాశనం చేస్తుందని వారు విమర్శించారు. డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండి జబ్బార్ డివైఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం యుతి యువకులు వారు పిలుపునిచ్చారు.

రెండు రోజులు పాటు జరుగుతున్న యూతియుకులకు శిక్షణ తరగతులు ఉద్దేశాన్ని వారు వివరించారు. యూత యువకులు చెడు మార్గం పోకుండా సమాజం వైపు రావాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యో సమస్యలను పరిష్కారం కోసం వారి సమస్యల కోసం యువజన సంఘం బలోపేతం కోసం రెండురోజులు శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. యువకులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు భాస్కర్ గౌడ్ కాజా ,శ్రీధర్ యాదవ్ ,నాగరాజు ఉన్నారు.

ఆత్మకురు ఆక్రమ భూకబ్జాలపై ఫిర్యాదు

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో అక్రమ భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పీసీసీ అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ నాగరాజుగౌడ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణంలో దాదాపు 450 ప్లాట్ల దాకా గత గ్రామ పంచాయతీ ప్రభుత్వానికి ఇచ్చిన 10శాతం భూములను ఇంటి నెంబర్ ఇచ్చి హక్కుదారులుగా అసైన్మెంట్ పత్రాలు ఇవ్వడం, పొలిటికల్ మాఫియా తయారై అమాయక ప్రజలకు ప్లాట్లుఅమ్మడం జరిగిందని, సామాన్య ప్రజలు తెలియక వీటిని తీసుకోవడం జరిగిందని, పట్టణంలో జరిగిన భూ కబ్జాలపై సర్వే నంబర్లు వివరాలతో సహా వివరించడం జరిగింది. సర్వేనెంబర్ 112 శ్రీ జగదీశ్వర కాలనీలో ఫైల్ నెంబర్ 518/ 88 ,తేదీ 24 .10. 1991 ప్రకారం ఇచ్చిన లేఅవుట్లో 7,080 చదరపు గజాలు భూమిని బినామీ పేర్ల మీద చేసి పెద్ద షెడ్డు నిర్మాణం చేశారని ఆరోపించారు. వెంకటరెడ్డి కాలనీలో సర్వేనెంబర్ 56, 57, 58 ,116 ,117, లో రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగా 10శాతం భూమిని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారన్నారు. సర్వేనెంబర్ 124 ఫ్రెండ్స్ కాలనీలో ప్లాట్ నెంబర్ 1 లో రోడ్డును ఆక్రమిస్తూ శాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సర్వేనెంబర్ 11 లు బసవరాజు గారికి సంబంధించిన జిపి పార్కు స్థలాన్ని 1472.27 చ. గ .బినామీ పేర్లతో మాయం చేశారని తెలిపారు. సర్వేనెంబర్ 114లో ఏం.వి. అశోక్ నగర్ కాలనీలు 175 ప్లాట్లు ఉండగా 176, 177, 179 గౌరవ కమిషనర్ గారు తేదీ 3 .10. 2019లో ఇచ్చి వివిధ వ్యక్తులపై ఇచ్చి బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసి మళ్ళీ అమ్ముకోవడం జరిగింది. సర్వే నంబర్ 499 అయ్యప్ప కాలనీ ఫైల్ నెంబర్ 121/1/ 2016, తేదీ 12. 8. 2006 లో 5శాతం జీపీ బినామీ పేర్లతో మాయం చేయడం జరిగింది., సర్వేనెంబర్ 504, కోర్టు వారి మధ్యంతర ఆర్డర్ డబ్ల్యూ పి నెంబర్ 4307బి 2021/ 2022 యధాస్థితి భూమి ఉంచాలని తేదీ 9. 4.2014 కోర్టు ఆర్డర్ డబ్ల్యూ పి నెంబర్ 35128/2021, ఏలాంటి ప్లాట్ రిజిస్ట్రేషన్ ఇతర అగ్రిమెంట్ లావాదేవీలు చేయరాదని 27. 12. 2021. ఆర్డర్ విధించిన పిడబ్ల్యుపి నెంబర్ 16960/ 2022 ఇలాంటి అక్రమాలు చేపడానికి వీలులేదని ఆర్డర్ న్యాయస్థానం తెలియజేయడం జరిగింది, కానీ మున్సిపల్ కమిషనర్ బినామీ ఇంటి నెంబర్లపై ,ఇంటి యాజమాన్య పత్రాలు ఇచ్చి పెద్ద ఎత్తున షాపుల నిర్మాణం జరిగినది. సర్వేనెంబర్ 517, 518 ,లో జీపి భూమి 5869 చ. గ. 01.14 గుంటల భూమిని బినామీలకు అమ్ముకోవడం జరిగింది. శ్రీరామ్ నగర్ బీటీ రోడ్డును సర్వేనెంబర్ 279లో ఎలాంటి లేఅవుట్ లేకుండా నాయి బ్రాహ్మణులకు ఇంటి నెంబర్లు, హక్కుపత్రాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. హైటెక్ టాకీస్ పక్కన శ్రీరామ్ నగర్ రోడ్డుకు గౌటాన్ భూమిని బినామీ పేర్లకు రిజిస్ట్రేషన్ చేయించి నిర్మాణాలు చేయడం జరిగింది. విద్యుత్ కాలనీలో భూమిని ఆక్రమణకు గుణామి పేర్లతో రిజిస్ట్రేషన్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం జరిగింది. శ్రీనివాసులు గౌడ్ కాలనీ సర్వేనెంబర్ 112, 113, కానాపురంలోని 10% భూమిని బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. సర్వేనెంబర్ 116 లో మార్కెట్ యాడ్ ఎదురుగా శివయ్య శెట్టి మరియు కుమారులు 10 % ప్రభుత్వ భూమి హక్కు పత్రాలు, ఇంటి నంబర్లు మునిసిపల్ కమిషనర్ బినామీ పేర్లపై రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా ఆత్మకూరు పరమేశ్వర చెరువు పక్కన కాడిగ గణేష్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి దగ్గర అవినీతికి పాల్పడి చెరువులను ఆక్రమించి పెద్ద మసీదు పక్కన మరుగుదొడ్లను తొలగించి రియల్ ఎస్టేట్ కు రోడ్డు వేయడం జరిగింది .శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 430,439,441 ,మొత్తం 40 ఎకరాలు భూమి దేవాదాయ శాఖకు సంబంధించి, దాదాపు 040ఎకరాలకు అక్రమనాకు గురై ఇండ్లు నిర్మాణం చేయడం జరిగింది. సర్వేనెంబర్ 442 426 ,444 మొత్తం చేర్ల పరమేశ్వర స్వామి గుడికి సంబంధించిన భూమి 18 ఎకరాల 24 గంటల భూమికి భూమిని 1885లో 14 ఎకరాలు తీసుకొని బీసీ కాలనీ ఏర్పాటు చేసి బీసీలకు



ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 04.24 24 గంటలు, పూజారి కరి బసయ్య పేరుమీద, ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమిని అప్పటి తాసిల్దార్ పట్టాయి ఇచ్చి భూమిని ప్లాట్ల రూపంలో గాయత్రి చేసి ఎలాంటి అనుమతి లేకుండా విక్రయించడం జరిగింది.మారుతి నగర్ కాలనీ ,అష్టలక్ష్మి , సబ్ రిజిస్టర్, వెంకటరెడ్డి కాలనీ, బీసీ కాలనీ, సర్వేనెంబర్ 430, 439, ఫ్రెండ్స్ కాలనీ, గాయత్రి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, రామకృష్ణ కాలనీ ,శివయ్య శెట్టి కాలనీ, రామ్ నగర్ కాలనీ ,అయ్యప్ప కాలనీ, బాబా కాలనీ ,విద్యుత్ కాలనీ ,శ్రీనివాస్ గౌడ్ కాలనీలలో మిగతా కాలనీలో ప్రభుత్వ ప్లాట్లు కబ్జా చేసి అసెస్మెంట్ నెంబర్లు ఇచ్చిన కమిషనర్ రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్టార్లను ప్రభుత్వ వెంటనే విచారణ చేయలన్నారు. భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు పగిలి గంగాధర్ గౌడ్, మక్తల్ నియోజకవర్గం తులసిరాజు ,ఆత్మకూరు పట్టణ ,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను చేపట్టాలని కలెక్టరుకు వినతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గం లో గతంలో మంజూరైన పెండింగ్ అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని సోమవారం నాడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లల్ పవర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ కోసం మొదటి విడత ఐదు కోట్లు రెండో విడత 32 కోట్ల మంజూరు అయి ఉన్నావని వాటిని వెంటనే ప్రారంభించాలని జిల్లాలో పెండింగ్లో ఉన్నటువంటి బైపాస్ రోడ్డు పనులను ప్రారంభించాలని అగ్రికల్చర్ కాలేజీ కోసం ఒక కోటి 50 లక్షలు మంజూర అయి ఉన్నాయని వాటిని వెంటనే చేపట్టాలని , అదేవిధంగా వనపర్తి పెబ్బేరు రోడ్డు 9 కిలోమీటర్లు ప్రారంభించాలని పాలిటెక్నిక్ నూతన హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని ప్యాలెస్ ఆధునికరణ చేపట్టాలని చిట్యాల పీర్లగుట్ట వద్ద డబుల్ బెడ్ రూమ్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్ టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డు విస్తరణ పనులు పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలని హెచ్ఎఫ్ నిధులతో ఐదు కోట్లు మాత్రమే ఖర్చు జరిగిందని మిగతా 15 కోట్ల నధులు పనుల కోసం ప్రారంభించాలని ఆయన అన్నారు అసంపూర్తిగా మిగిలిపోయిన అటువంటి పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలని టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి



ప్రారంభించాలని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని 33 /11 కె.వి, మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని అదేవిధంగా డ్రైనేజీలు కరెంటు పోలీసులు మార్చాలని రోడ్ల విస్తరణ లో ఇండ్లు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలని పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని హాయ్ నన్నారు స్పందించిన కలెక్టర్ పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు ఆయన ఎంత జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జడ్పిటిసిలు పద్మ వెంకటేష్ రఘుపతి రెడ్డి ఎంపీపీ లో శ్రీధర్ రెడ్డి సేనాపతి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ వైస్ చైర్మన్ కర్ర స్వామి మాజీ మార్కెట్ చైర్మన్ లు పి రమేష్ గౌడ్, లక్ష్మారెడ్డి నందిమల్ల అశోక్ తదితరులు ఉన్నారు

హమాలీ కార్మిక సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

హమాలీల యొక్క ఎగుమతి దిగుమతికి సంబంధించిన నూతన కూలి రేట్ల ఒప్పందానికై హమాలీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు.సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆఫీసు సూపర్డెంట్ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు మాట్లాడుతూ తెలంగాణ పౌరసరఫరాల సంస్థ వారు హమాలీల యొక్క ఎగుమతి దిగుమతికి సంబంధించిన నూతన కూలి రేట్ల ఒప్పందానికై హమాలీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. 2023 డిసెంబర్ తో పాత కూలీరెట్ల ఒప్పందం అగ్రిమెంట్ పూర్తయిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై , జీసిసి 178 ఎంఎల్ఎస్ పాయింట్లు 32 60 మంది హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎఫ్ ద్వారా పేద ప్రజలందరికీ, హాస్టల్స్‌లకు అంగన్వాడీ కేంద్రాలకు మధ్యాహ్న భోజన ం నిర్వహించే పాఠశాలలకు నిత్యవసర సరుకులను చేరవేయడంలో కీలక భూమికను పోషిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో జీవో నెంబర్ ఏడు ప్రకారం డిసెంబర్ 23,2023 వరకు తెలంగాణ రాష్ట్రంలోని పౌరసరఫరాల సంస్థ మరియు జీసిసి హమాలీ కార్మికులకు 20223 సంవత్సరాలలో జరిగిన రేట్ల ఒప్పందం 2023 తో ముగిసింది అని గత నాలుగు ఒప్పందాలలో ప్రభుత్వ అధికారులు అంగీకరించిన



ఈఎస్ఐ సౌకర్యం జిసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం మహిళ స్వీపర్లకు కనీస వేతనాలు నేటికీ అమలు కావడంలేదన్నారు హమాలీలు అందరూ అట్టడుగు వర్గాలకు చెందిన పేదలని వెనుకబడిన వర్గాల కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 202425 సంవత్సరాల ఎగుమతి దిగుమతి నూతన రేట్ల ప్రస్తుతం ఉన్న 26 నుండి 35 రూపాయలకు పెంచి ఒప్పందం వెంటనే చేయాలని ఆయన కోరారు ఆయన వెంట సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి తెలంగాణ ఆల్ అమాలి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు జి కురుమయ్య డి కురుమయ్య తదితరులు ఉన్నారు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ధర్నా



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ 6 నెలల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ సమక్షంలో లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి ఇప్పటికి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉండడం వల్ల శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం వేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పద్మ, జయమ్మ, భాగ్యమ్మ, నరసింహ, సుభాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడి బాట



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, రామా పురం గ్రామంలో గాంధీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట నిర్వహించారు. కరపత్రం ద్వారా ప్రతి ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రచారం చేశారు. విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు హాస్టల్, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం తో పాటు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కేవలం ప్రభుత్వ బడులలోని ఉంటుందని సూచించారు.

12న లక్కీడ్రా

నవతెలంగాణ కందనూలు

జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు ఈనెల 12వ తేదీన లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలు తెలిపారు. 2024-25 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద డే స్కాలర్స్, రెసిడెన్సియల్ పాఠశాలల్లో 1వ తరగతిలో డే స్కాలర్స్‌గా ప్రవేశం కోసం , 5 తరగతిలో రెసిడెన్సియల్ స్కూల్‌లో ప్రవేశం కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇదివరకే ఆయా పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. ఒకటో తరగతిలో 90 సీట్లు, ఐదో తరగతిలో 88 సీట్లను లక్కీ డ్రా ద్వారా భర్తీ చేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా క్రీడా మైదానంలో తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది విద్యార్థులు బెల్ట్ లో కిక్స్, పంచెస్, వుంసే, వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి బెల్టులు సర్టిఫికెట్లు గెలుపొందడం జరిగిందివిద్యార్థులు నాగర్ కర్నూల్, కొల్లాపూర్ ,తాడూరు మండలం నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది కలర్ బెల్ట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకునాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ శ్రీను విద్యార్థులకు సర్టిఫికెట్స్ బెల్టులు అందజేశారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న ఉన్నప్పటి నుంచి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లాంటి విద్యలు ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని వారి ఆత్మ రక్షణకు చాలా ఉపయోగపడుతుందన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రెటరీ మాస్టర్ రవికుమార్, జిల్లా తైక్వాండో ట్రెజరర్ మాస్టర్ స్వాతి, మాస్టర్ రామకృష్ణ. మాస్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన



నవతెలంగాణ- వంగూరు

ఖరీఫ్ పంటలలో అధిక దిగు బడి లాభాలు వచ్చే విధంగా మెలికలు పాటించాలని జిల్లా వ్యవసాయ సైంటిస్ట్ ప్రభాకర్ రెడ్డి జిల్లా అధికారులు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వై వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రైతుల సద స్సు కార్యక్రమంలో పత్తి వరి సాగు డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేసినట్లయితే అధిక దిగుబడితో లాభాలు పొందవచ్చని వారు సూచించారు. విత్తనాలు ఎరువులు ఫెస్టిసైడ్స్ గుర్తింపు పొందినవే వినియోగించాలని జనము,పామ్, ఆయిల్, కంది, పెసర, మొక్కజొన్న, మినుములు వంటి పంటలపై టెక్నాలజీతో వ్యవసాయం చేసినట్లయితే అధిక దిగుబడి పొంది లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ కేవీఎం రెడ్డి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి డైరెక్టర్ రాజా రంగారావు పాల్గొని రైతుల పట్ల శ్రద్ధ చూపించకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులు ముందంజలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని తనుజారాజ్ ,ఏఈవోలు సంతోషి నాయక్ ,ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, కవిత, రైతులు భాస్కరరావు, ప్రకాష్ రావు, శంకర్ యాదవ్ ,వెంకటస్వామి, హరినాథ్, నరేందర్ గౌడ్, పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయానికి 14 ఫిర్యాదులు

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాం తాల నుండి 14 మంది ఫిర్యాదులు ఫిర్యాదులు తగు న్యాయం గురించి -02భూమి పంచాయతీలు. -10 కుటు ంబ తగాదాలు. -02 అందజేశారు. ఫిర్యాదుదారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ స్వయంగా మాట్లాడే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారుల సమస్యలను సంబంధిత అధికారులకు తెలిపి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులకు సూచించారు.

విత్తనాల నమూనాల సేకరణ



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో విత్తనాలు అమ్మే దుకాణాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారికమల్ కుమార్ విత్తనాల నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, కందులు, జొన్నలు, పెసర్లకు సంబంధించిన విత్తనాల నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు విత్తన ప్యాకెట్లను విత్తనాలు పురుగుల మందులు రైతు పంపిన నిల్వకు సంబంధించిన రికార్డులను పరిశీలించరు. రసీదు ఇవ్వడం తప్పనిసరి అని అన్నారు. లైసెన్సులు లేకుండా వ్యాపారాలు చేయొద్దని 30 రోజులలో ప్రభుత్వం ద్వారా అనుమతులు పొందిన విత్తనాలు అమ్మాలని కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈఓ సాయిరాం ఉన్నారు.

కల్వకుర్తిలో రియల్ వ్యాపారం డమాల్..

- ఇబ్బందులు పడుతున్న పొలాలు, ప్లాట్లు అగ్రిమెంట్ చేసుకున్న వ్యాపారులు
- టీడీపీ అధికారంలోకి రావడంతో మరిన్ని ఇబ్బందులు..



నవతెలంగాణ -కల్వకుర్తి

ఆరు నెలల క్రితం వరకు మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం పూర్తిగా తగ్గిపోయింది. కల్వకుర్తి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఢమాల్ కావడంతో వ్యాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లక్షలకు లక్షలు పెట్టి ప్లాట్లు, వ్యవసాయ పొలాలు అగ్రిమెంట్లు చేసుకున్న వ్యాపారులు ఆ పొలాలు ప్లాట్లు అమ్ముడుపోక అనేక ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నగరానికి కల్వకుర్తి ప్రాంతం అతి సమీపంలో ఉండడంతో గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ జోరందుకుంది. దీంతో ఈ ప్రాంతంలో వ్యవసాయ పొలాలతో పాటు ప్లాట్ల రేట్లు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ చేసే మధ్య వార్తలు ప్లాట్ల రేట్లు వ్యవసాయ పొలాల రేట్లు పెరగడానికి ప్రధాన కారణమని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. వారి అవసరాల కోసం చలవిడిగా భూముల రేట్లు పెంచినట్లు సమాచారం. ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా తగ్గిపోవడంతో మధ్య వార్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు దాదాపు 200 మందికి పైగానే ఉండాలంటే ఇక్కడ వ్యాపారం గతంలో ఏ విధంగా కొనసాగిందో చెప్పకనే తెలుస్తుంది. కల్వకుర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో వ్యవసాయ పొలం ఎకరా 30 నుంచి 50 లక్షల ధర పలుకుతుంది. ప్లాట్ల రేట్ల విషయానికి వస్తే వాటి ధరలు సైతం భారీగా పెరిగిపోయాయి. పట్టణంలో ఎక్కడైనా కొనాలంటే గజం 20 నుంచి 30 వేలకు పైగానే ధర పలుకుతుంది. దీంతో కొంతమంది ప్లాట్లు కొనాలనుకునేవారు కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో కొనుగోలు చేస్తున్నారు.

-వ్యవసాయ భూములు,
ప్లాట్ల ధరలు తగ్గే అవకాశం

కల్వకుర్తి ప్రాంతంలో రాబోయే రోజులలో వ్యవసాయ భూముల తో పాటు ప్లాట్ల ధరలు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ మధ్యకాలంలో భారీగా రేట్లు పెరగడంతో ప్లాట్లు, వ్యవసాయ పొలాలు కొనుగోలు చేయడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. హైదరాబాద్ నుంచి వ్యాపారులు వచ్చి రేటు అడిగి వేను తిరిగి పోతున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా తగ్గిపోయింది.

-రకరకాల ఆఫర్లతో
ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం

కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో పలు కంపెనీలకు చెందిన వ్యాపారులు వెంచర్లు చేసి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఐదారు కంపెనీలకు చెందిన వ్యాపారులు మధ్యవర్తులను ఏజెంట్లుగా పెట్టుకొని ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్నారు. ఒక్క ప్లాట్ విక్రయిస్తే ఏజెంట్ కు దాదాపు రెండు లక్షల పైగానే కమిషన్ అందజేస్తున్నారు. ఈ వ్యాపారం సైతం ఇటీవల పూర్తిగా ఆగిపోయింది. వివిధ పేర్లతో వెంచర్ చేసిన వ్యాపారులు నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది..

-తెలుగుదేశం అధికారంలోకి రావడంతో
రియల్ ఎస్టేట్ వ్యాపారం మరింత పతనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మరింత పతనం అయ్యే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పెట్టుబడిదారులు ఆంధ్ర వైపు తరలిపోయే అవకాశం ఉన్నందున ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ తగ్గిపోతుందని పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. ఆంధ్రాలో వ్యవసాయ భూములతో పాటు ప్లాట్ల ధరలు తక్కువగా ఉండటంతో అక్కడి వ్యాపారులు అక్కడే పెట్టుబడులు పెడతారని అభిప్రాయం ఉంది.



ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు 14 వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్ , సీతారామారావు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్యను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.డిపిఓ, ఆర్ డబ్ల్యు ఓ, వెటర్నరీ, ఎంపీడీవో, ఏడిఎస్ఎల్ఆర్, డీఈవో, లేబర్ ఆఫీస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు.

సివిల్ సప్లై హమాలీలకు రేట్ల ఒప్పందం చేయాలి

-సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సుధాకర్



సివిల్ సప్లై హమాలీ లకు రేట్ల ఒప్పందం గడువు ముగిసి ఆరు నెలలు కావస్తున్న నేటికీ కొత్త రేట్ల ఒప్పందం చేయకపోవడం దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సుధాకర్ అన్నారు సోమవారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల కలెక్టరేట్ ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై, జిసిసి హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులకు గుర్తించాలని బయోమెట్రిక్ విధానం వలన పెరిగిన పనిబరానికి అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు 26 రూపాయల నుండి 35 రూపాయలకు పెంచాలని పౌరసరఫరాల సంస్థలు అమలు అవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిసిసి హమాలీలకు వర్తింప చేయాలని పిఎఫ్ అమలు చేయాలని ప్రమాద వశత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని గత వేదన ఒప్పందంలో అంగీకరించిన ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పర్వతాలు, సివిల్ సప్లై యూనియన్ నాయకులు యాదయ్య,గంగయ్య చంద్రయ్య, గోపాల్, వెంకటయ్య, జంగయ్య, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికురాలి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్

నవతెలంగాణ -పెంట్లవెల్లి



పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోల్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికురాలు పెంటమ్మ గత 15 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వచ్చి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్ పెంటమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్ పెంటమ్మ గ్రామ పారిశుధ్యం కోసం మరియు కరోనా సమయంలో ప్రాణాలు సైతం తెగించి ప్రజలకు గ్రామానికి సేవలు అందించారని ఆయన అన్నారు. కాబట్టి ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకొని అన్ని విధాలుగా న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సుల్తానా బేగం చేతులమీదుగా దహన సంస్కరణల కోసం పదివేల రూపాయల చెక్కును వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, కోశాధికారి చిట్టెమ్మ, జిల్లా నాయకులు మహమ్మద్ మండల నాయకులు కృష్ణయ్య, ఎల్లమ్మ, దేవమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరుణ్, సిపిఎం పార్టీ నాయకులు హనుమంతు, గోపాల్, శ్రీనివాసు, లక్ష్మయ్య గ్రామ కారోబార్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పాఠ్యపుస్తకాలను, నోటు బుక్కులను ఆయాపాఠశాలలప్రధానోపాధ్యాయులకు మండల ఇంచార్జ్ విద్యాధికారి ఎస్.చంద్రుడు అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యాధికారి చంద్రుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాక పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, రెండు జతల ఏకరూప దుస్తులు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకటయ్య,ఏపీఎం అరుణ,సిఆర్పిలు, పదరా రమేష్ రెడ్డి, ఈశ్వరయ్య, ఎంఐఎస్,స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ బి శివలింగంలు పాల్గొన్నారు.

పాఠశాలకు చేరిక

పెంట్లవెల్లి: జూన్ 12న పాఠశాలలు వేసవి కాల సెలవులను ముగించుకొని తిరిగి పున ప్రారంభం కావడంతో పెంటవెల్లి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు నూతన స్కూల్ యూనిఫామ్ లు సోమవారం పాఠశాలకు చేర్చామని మహిళా సమాఖ్య ఏపీవో ఎండి గౌస్దిన్ తెలిపారు. దాదాపుగా 1200 స్కూల్ యూనిఫామ్ లు మహిళ సంఘాల ఆధ్వర్యంలో కుట్టి ప్రభుత్వ పాఠశాలలకు చేర్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివి రావు, జటప్రోల్ ప్రధానోపాధ్యాయులు తల్లోజు శ్రీనివాస్ చారి మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మారిన ఇన్వేర్టర్లు



పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పట్టపగలే అంధకారం నెలకొంది. మండల కేంద్రంలో సోమవారం కురిసినటు వంటి సాధారణ వర్ష పాతానికి కరెంట్ అధి కారులు విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. దీనితో తహశీల్దార్ కార్యాలయం లోని రికార్డ్ సెక్షన్, తహసిల్దార్ గది, గిర్దావరి హాల్ అంతా చీకటి మాయమైంది. దీంతో టార్చ్ లైట్ సహాయంతో తమ యొక్క విధులను కొనసాగించారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : సీఐటీయూ



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పడినటువంటి విద్యుత్ కొరతను త్వరగా పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

మొలకెత్తిన పత్తి మొలకలు ధ్వంసం

- బాధితులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ - ఊరుకొండ



తాము వేలకు వేలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పత్తి పంటను సర్వనాశనం చేశారని ఊరుకొండ మండల పరిధిలోని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన మహిళ రైతు అయినాల సౌజన్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అర్ధరాత్రి మండల పరిధిలోని జయ బోయినపల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 58/అ/2 లో గల ఎకరం భూమిలో సాగుచేసిన పత్తి పంటను గ్రామానికి చెందిన ఎలుగొండ కృష్ణారెడ్డి, మాదాయిపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ పెంటయ్యలు చక్కగా మొలకెత్తిన పత్తి మొక్కలు ధ్వంసం చేశారని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదివరకు కూడా ఇలాగే సాగు చేసిన పంటను ధ్వంసం చేశారని వారు వాపోయారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితురాలు అయినాల సౌజన్య పంటను ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఎలుగొండ కళావతమ్మ పత్తి పంటను సాగుచేసిన రైతు సూర్య నాయక్ కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పంట సాగు చేసి జీవనం సాగిస్తున్న తమను ఇబ్బందులకు గురిచేస్తున్న కృష్ణారెడ్డి, పెంటయ్య, కళావతమ్మల నుండి రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టే మహిళలకు ఆనందం

-ఒక్క డ్రస్సు కూలి రూ.75 పెంచుతూ ఉత్తర్వులు జారీ.



అచ్చంపేట: ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులకు ప్రతి ఏడాది ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అనేక ఆకర్షితమైన పథకాలు అమలు చేయడం జరుగుతుంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం పౌష్టికమైన ఆహారం, మొదలకు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు అన్ని వర్గాల పిల్లలు ఒకే రకమైన డ్రెస్ కోడ్ ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరుగుతుంది. గతంలో యూనిఫామ్ లకు సంబంధించిన క్లాత్ ను కొనుగోలు చేసి ప్రైవేటు వ్యక్తుల ద్వారా గుర్తించి విద్యార్థులకు పంపిణీ చేసేవారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల డ్రస్సులు మహిళా సంఘాల సభ్యులు కుట్టాలని నిబంధనలను విధించారు. జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న మహిళా సంఘం సభ్యులు విద్యార్థుల యూనిఫామ్ లు కుడు తున్నారు. గత ఏడాది ఒక డ్రెస్సు కుట్టినందుకు 50 రూపాయలు చెల్లించేవారు. ప్రస్తుతం మహిళా సంఘాల సభ్యులు డ్రెస్సులు కుట్టడంతో ఒక్కొక్క డ్రెస్సుకు. రూ 75 రూపాయలు చెల్లించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాగర్ కర్నూలు జిల్లాలో 20 మండలాలు 461 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 566 ప్రాథమిక పాఠశాలలు, 128 ప్రాథమికోన్నత పాఠశాలలు, 131 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో 78,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరికీ రెండు జతల యూనిఫామ్ లు ఉచితంగా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కొక్క యూనిఫామ్ కు 50 రూపాయలు గిట్టుబాటు కావడం లేదని ఒక్కొక్క జతకు కూలి రూ.150 రూపాయలు నుంచి రూ. 200 రూపాయలు ఇవ్వాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. మహిళా సంఘాల సభ్యుల వినతులకు స్పందించిన ప్రభుత్వ సిఎస్ శాంతకుమారి ఒక్కో జతకు రూ.75 రూపాయలు చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఆయా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బడి పిల్లల యూనిఫామ్ లు మహిళా సంఘం సభ్యులు కుట్టుతున్నారు.రెండో విడత యూనిఫామ్ లు కుట్టుతున్నారు. అచ్చంపేట మండలంలో 48 పాఠశాలలకు సంబంధించిన 1853 విద్యార్థులకు సంబంధించిన యూనిఫాంలు38 మంది మహిళ సభ్యులు కుట్టుతున్నారు. లింగాల మండలంలో 2126 మంది విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు 32 మంది మహిళా సభ్యులు కుట్టుతున్నారు. ఉప్పునుంతల మండలంలో 33 పాఠశాలలకు సంబంధించిన 1857 మంది విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు 25 మంది మహిళా సంఘం సభ్యులు కుట్టు తున్నారు. 8పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల డ్రస్సులు పూర్తిచేసి మండల విద్యాధికారికి అప్పగించారు. ఇలా 20 మండలాలలో మహిళా సంఘం సభ్యులు పాఠశాలల విద్యార్థుల డ్రస్సులు కుట్టుతున్నారు. మరో నాలుగు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులందరికీ ఉచిత యూనిఫామ్‌లు పంపిణీ చేసేవిధంగా విద్యాశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

త్రిపుర గవర్నర్ రాక

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వట్టెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానాన్ని దర్శనానికి త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి వారికి హార్దిక స్వాగతం పలుకుతున్నట్లు దేవాలయ కమిటీ తెలిపారు



దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యత ఇస్తూ సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తెచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లతో వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు.

కెనాల్‌కు మరమ్మతులు చేయించాలి : ఎమ్మెల్యే



మక్తల్ : రెండు రోజుల్లో కెనాల్‌కు మరమ్మతులు చేయించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం సంఘం బండ రిజర్వాయర్ నేరడగం గ్రామం జీరో పాయింట్ దగ్గరలో లెవెల్ రైట్ కెనాల్‌ను మక్తల్ ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం కెనాల్ మరమ్మతులు చేయించేందుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యేకి సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల్లో కెనాల్‌కు మరమ్మతులు చేయిస్తామని ఎమ్మెల్యేకి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మా రెడ్డి, గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలపై 14 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. అవి: భూములకు సంబంధించినవి 8, కుటుంబ గొడవలు 3, యాక్సిడెంట్ సంబంధించి 1, కులా పంచాయతీ 1, చీటింగ్ కేసు- 1 వచ్చినట్లు మొత్తం 14 ఫిర్యాదులు రావడం జరిగిందని ఒక ప్రకటనలో ఎస్పీ తెలిపారు. వాటిని చట్టప్రకారం పరిశీలించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సూచించారు. భూములకు సంబం ధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించు కోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలిపారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కా రానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా,





భద్రత కల్పించాలని సూచి ంచారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజ లు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతోంది..

నారాయణపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ 1430 కథలప్ప ,ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 1481 వీ.రెడ్యానాయక్‌లు ఏఎస్ఐ లుగా ప్రమోషన్ పొందారు. సోమవారం వారు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిశారు. ఎస్పీ ఏఎస్ఐ వారికి ర్యాంక్ వన్ స్టార్‌ను

తొడిగి శుభాకా ంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదో న్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచు తుందని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ రామ్‌లాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు ..
పారదర్శకంగా నిర్వహించాలి : టీఎస్ యూటీఎఫ్



నవ తెలంగాణ - నారాయణపేట

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం డీఈఓ అబ్దుల్ ఘనికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. జూన్ 1, 2024 వరకు ఉన్న ఖాళీలన్నింటిని బదిలీలు, పదోన్నతుల్లో కల్పించాలన్నారు. సీనియారిటీ జాబితాలో తప్పులు సవరించి పారదర్శకంగా జాబితా రూపొందించాలని కోరారు. బదిలీలు, పదోన్నతుల్లో తప్పుడు వైద్య ధ్రువీకరణ పత్రాలు, స్పోజ్ కేటగిరి పత్రాలు సమర్పించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే బాలాజీ, కోశాధికారి కే. భీమయ్య, జిల్లా కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై
న్యాయ విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకాలపై విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి నరహరి మాట్లాడుతూ చాలామంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నీట్ పరీక్ష రాయడం జరిగిందని, ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన 8 మంది విద్యార్థులకు ఒకే ర్యాంకు రావడం చాలా దురదృష్టకరం అని, పేపర్ లీకేజీ వల్లనే ప్రైవేట్, కార్పొరేట్, కళాశాలల వల్ల పేపర్ కు డబ్బులు తీసుకుని పేపర్ లీకేజీ చేయడం ద్వారా చాలామంది మధ్య తరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులు నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పవన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్, కనకప్ప, సాయి, రామ కృష్ణ, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

కొనసగుతున్న 'బడిబాట'



నవ తెలంగాణ - నారాయణపేట

బడిబాట కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం సింగారం గ్రామంలో ఇంటింటికీ ఉపాధ్యాయ బృందం వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ఎవరైతే విద్యార్థులు పాఠశాలకు రానిచో ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించాలని, చదువు జీవితంలో వెలుగునిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉపాధ్యాయులు బోధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ బుక్స్ , దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికీ తిరుగుతూ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, లక్ష్మణ్, భాను ప్రకాష్, శోభారాణి, శిరీష తదితర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

నవ తెలంగాణ - ఊట్కూర్

మండ కేంద్రమైన ఊట్కూర్‌కు చెందిన మిషన్ భగీరథ కార్మికుడు శేఖర్(45) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సోమవారం మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కుటుంబానికి ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, జలాల్, కోక్కు లింగం , శంకర్ , మల్లెపల్లి అశోక్, చందాపురం రవి కుమార్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ

నవతెలంగాణ - నారాయణపేట

క్షత్రియ సమాజ్ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షులు నాగురావు నామాజీ అన్నారు. సహస్రార్జున క్షత్రియ (కత్రి)సమాజ్ జిల్లా కేంద్రంలోని ధ్రువపేట్ ఆధ్వర్యంలో జిల్లా లోని వివిధ గ్రామాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, గత సంవ త్సరం ఐఐటీ, నీట్‌లో ప్రతిభ కనబరిచి వివిధ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులను ఎస్ ఎస్ కే సమాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగురావు నామాజీ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి పట్టణానికి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూల్ పేట సమాజం అధ్యక్షులు నారాయణ రావు నగరి, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్



శ్రావణ్, మడి సమాజ్ అధ్యక్షులు నాగురావు కమలాపూర్, ప్రాంతీయ సమాజ్ ఉపాధ్యక్షులు శ్రీ రాజ్ కుమార్ నామాజీ, నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, మహిళా మండలి అధ్యక్షురాలు రేణుక రామ్ సోలాపూర్, నారాయణపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రమీలా బాయ్ హనుమంతరావు చామకూర, అంబికా శ్రీనివాస్ కమలాపూర్, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు వివిధ గ్రామసభ అధ్యక్షులు దూల్ పేట్, మడి గ్రామసభ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బుక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంలో స్థానిక ఎం.ఆర్.ఓ ఆఫీస్‌కు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన మల్లస్ కోటి శంకర్‌కు సంబందించిన మల్లికార్జున బుక్ సెంటర్, స్టేషనరీ షాపును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు అన్ని రకాల బుక్స్,స్టేషనరీతో పాటు అవసరమైన అన్ని వస్తువులను అందుబాటులో ఉంచాలని షాప్ నిర్వాహకులు మల్లస్ కోటి శంకర్‌కు సూచించారు. తను ఎంచుకున్న వ్యాపార రంగంలో ముమ్ముందు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, అభినందించారు. నర్వ పరిసర ప్రాంత విద్యార్థులకు కావాల్సిన నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పోటీ పరీక్షల మెటీరియల్, స్కూల్ బ్యాగ్స్, లంచ్ బాక్సెస్, వాటర్ బాటిల్స్ తదితర జనరల్ వస్తువులన్ని ఇక్కడ సరసమైన ధరలలో అందుబాటులో



ఉంటాయని షాప్ నిర్వాహకుడు తెలిపారు. అన్ని రకాల స్టేషనరీ అందుబాటులో ఉందని, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాల దాసరులకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని..
అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

మాల దాసరులకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సోమవారం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుల గోవర్ధనగిరి దశరథ, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి మాట్లాడుతూ గద్వాల మండలం మదనపల్లి గ్రామానికి చెందిన దాసరులు వివక్షకు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మాల దాసరుల ప్రధాన జీవన విధానం మాలకులస్తులకు వివాహాలు జరిపించడం, కర్మకాండలు చేయడం, రామాయణ భాగవతాల్లో ఉన్న పద్యాలను అట్లాగే ఆ భాగవతాలను మేము ఆచరిస్తూ ఆ పాటలు పాడుతూ వివిధ పండుగలు అంటే సంక్రాంతి, దసరా, దీపావళి సందర్భాల్లో తమ కుల వృత్తిని ఆచారిస్తూ తమ వేషధారణలతో హరిదాసుడిగా మేము ఆయా ప్రాంతాల్లో ఆయా గ్రామాలలో పర్యటిస్తుంటామని పేర్కొన్నారు. రాజకీయ నాయకులకు, అధికారులకు తమకు ఎస్సీ కుల సర్టిఫికెట్ ఇప్పించాలని కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా వస్తున్న మాలదాసరులు ఎన్నో ఇబ్బందులు



పడుతున్నారన్నారు.రాజకీయ నాయకులు , ప్రభుత్వం సహకరించి మాల దాసరులకు ఎస్సీ కుల సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. లేనిచో రాష్ట్ర కు ల సంక్షేమం ద్వారా ముందుకు తీసుకువెళ్లటకు ఎటువంటి ఆందోళనకైనా సిద్ధపటానికి మేమందరం సంసి ద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. రాష్ట్ర మాల దాసరి కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తి , రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధనగిరి దశరథు న్యాయవాది ఖమ్మం జిల్లా 15 కుటుంబాల వారు గత 14 సంవత్సరాలుగా ఎస్సీ కుల సర్టిఫికెట్ కోసం పోరాటం చేస్తున్నారని, అయినప్పటికీ తహసీల్దార్, ఆర్డీవో , కలెక్టర్‌లలో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాల దాసరి కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్ అందిస్తే రాజకీయంగా ఎదుగుతారని, అక్కడున్న గ్రామస్తులు అందరూ వీరి మీద కక్ష కట్టి అధికారుల మీద ఒత్తిడి తెచ్చి వారికి కుల సర్టిఫికెట్ మాల దాసరి కులం సర్టిఫికెట్ రాకుండా ఒత్తిడి చేస్తున్నారన్నారు. మేము మాల దాసరి కులస్తుల మైన తమకు మాల దాసరి కుల సర్టిఫికెట్ ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్‌కి విన్నవించుకున్నారు.



పుట్టగొడుగుల్లా..
పుట్టుకొస్తున్న కల్లు దుకాణాలు

- అనుమతులు కొన్నింటికీ.. అమ్మేటివి ఎక్కువ..
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో కల్లు విక్రయానికి 4 దుకాణాలకు మాత్రమే అను మతులు ఉన్నాయి. ఆ దుకా ణాలలో చెట్టు కల్లు మాత్రమే విక్రయానికి అనుమతులు ఉన్నవి. కానీ నారాయణపేటలో అందుకు భిన్నంగా అనుమతులు లేకుండా గల్లి గల్లిలో.. వీధి వీధిలో పుట్టగొడుగుల కల్లు దుకాణాలు వెలిశాయి. ఆ కల్లు కూడా అసలైన కల్లు విక్రయించడం లేదని, అందులో మత్తు కోసం ఏదో కలిపి కల్లు ప్రియులకు హాని కలిగిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కల్లు దుకాణాలు అధికార పార్టీకి చెందిన కొం దరు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యో గులు చలామణి చేస్తూ దౌర్జన్యంగా విక్రయింప జేస్తున్నారని, తమ ప్రభుత్వం మా ఎమ్మెల్యే అని, ఎన్నికలకు ముందు వేరే పార్టీలో ఉండి ఎన్నికల తర్వాత అధికార పార్టీ వైపు చేతులు కలిపి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు పేర్కొంటున్నారు. అనుమతులు లేకుండా కల్లు విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమా ర్జనకు పాల్పడున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కల్లు బాబులకు మత్తు కల్లు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని పలవురు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసు కెళ్లిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం కొసమెరుపు. మామూళ్ల మత్తులో అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఇట్టే అర్థమవుతున్నది. బహార్‌పేట వీధిలో గల్లి గల్లిలో ఇండ్లలో కల్లు విక్రయిస్తుంటే పలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కొందరు ఎక్సైజ్ సీఐ కు విన్నవించిన పట్టించుకోవడం లేదని, అలాగే రూ.20 రూపాయలకు విక్రయించాల్సిన కల్లు రూ.25లకు గల్లీలలో విక్ర యిస్తూ సొమ్ముచేసుకుంటున్న పరిస్థితి. ఇళ్ల మధ్యలో ఇండ్లలో విక్రయి స్తుండడంతో మహిళలు సైతం కల్లు తాగడానికి వస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. దీంతో విష యంపై వారి ఇళ్లలో గొడవలు చోటుచేసు కుంటున్నట్లు పలు కుటుంబాలకు చెందిన వారు పేర్కొంటున్నారు. అందు బాటులో కల్లు విక్రయిస్తుండడంతో పేద, మధ్యతరగతి వారు కల్లుకు బాని సలై తమ జీవితాలను , సంసారాలను నాశనం చేసుకుంటున్న పరి స్థితి. మహిళలకు ప్రతి రోజు కల్లు తాగనిదే నిద్ర పట్టదనట్టుగా ఉంటు న్నారు. నిద్ర కోసం కల్లులో ఎలాంటి మత్తు పదార్థం కలుపుతున్నారో అర్థం కావడం లేదు. నిద్రకు బానిసలుగా మారుతున్న పరిస్థితి. బాహర్ పేటలో పేరుకు మాత్రమే హెూటల్, విక్రయించేది అను మతులు లేని కల్లు, లిక్కర్ రాత్రి 12 గంటల వరకు విక్రయిస్తుండటంతో చుట్టూ పక్కల వారికి ఇబ్బంది కరంగా మారింది. ఈ విషయంపై ఆబ్కారీ అధికారులకు విన్నవించినను పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఏ ఒక్కరోజు కూడా రైడ్ చేసిన పాపన పోలేదని, ప్రజలు కల్లు మత్తులో ఉంటే, ఆబ్కారీ అధికారులు ఏ మత్తులో ఉంటున్నారోనని వీధి ప్రజలు వాపోవుతున్నారు. ఎందుకు రైడ్లు చేయడం లేదని ప్రజలు ఒకరికొకరు ప్రశ్నించుకోవడం గమనార్హం. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అనుమతులు లేని కల్లు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు. ఈ విషయమై కలెక్టర్‌దృష్టి సారించాలని ప్రజలు కోరు తు న్నారు. అనుమతులు లేని కల్లు విక్రయించే వారి పై ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నారని ఎక్సైజ్ సీఐ వివరణ కోసం ఫోన్ చేస్తే సీఐ ఫోన్‌కు స్పందించలేదు.

ఖరీఫ్ ప్రారంభం.. రైతుబంధు ఏదీ..?

నవ తెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని వర్షాకాలం ప్రారం భమై పది రోజులు కావ స్తుంది. తుఫాను కారణాల వర్షాలు పడడంతో ఖరీఫ్ పంటల సాగుకు దుక్కులు దున్ని.. విత్తనాలు విత్తనానికి సమయం ఆసన్నమైంది. ఇదివరకు వ్యవసా యదారులు పత్తి విత్తనాలు ఉంచడం జరిగింది . ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద అందించే రైతుబంధు డబ్బులు పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ హయంలో ఇచ్చిన హామీలను రైతులకు రైతుబంధు సరైన టైంలో రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఎకరానికి రూ. 5,000 చొప్పున ఇచ్చే రైతుబంధు కాదు.. ఎకరానికి రూ. 7500 రైతు భరోసా ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మృగశిర కార్తె అయిపోయి.. నాట్లు మొదలై, దుక్కులు దున్నుతుంటే పెట్టుబడి సాయం అందించడంలేదని, దీంతో దిక్కుతోచని స్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. పతి సంవత్సరం జూన్ నెలలో ఇచ్చే రైతుబంధు ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదని, కార్యాచరణ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ఉండవల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభిమానులు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించిన సందర్భంగా సోమవారం సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాలాభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ ఎస్‌ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. మండలంలోని పుల్లూరు గ్రామంలో గ్రామ ఇన్‌చార్జి డెక్కేసుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు చేయూతగా గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ, చాంద్ భాషా , విజయ శేఖర్ , నాగరాజు , బోయ నాయుడు , అయ్యన్న , బోయ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురువడంతో నారాయణపురం, ఆల్మట్టి డ్యామ్ పూర్తిగా నిండిపోవడం జరిగిందని, నెట్టెంపాడు ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు నీళ్ల రావడంతో నెట్టెంపాడు లిఫ్ట్ -1 ద్వారా నీటిని విడుదల చేయాలని ఈఎన్‌సీ నీటిపారుదల అధికారితో సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోన్ లో మాట్లాడడం జరిగింది. రైతులకు పంట పొలాలకు వరి నార్లు వేసుకొనె సమయం వచ్చిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువులు, కాలువలకు నీళ్ల నింపే విధంగా కృషి చేయాలని కోరారు.

హామీల అమలుకు పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుదాం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ధరూరు గద్వాల ఇటిక్యాల మండలాలకు సంబంధించిన రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ రిజర్వేషన్లు రద్దు చేయబోమని తదితర హామీలను ఇచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలను సమీకరించి సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు పోరాటాలకు రూపకల్పన చేయాలని అన్నారు. అదే సందర్భంలో చట్టబద్ధ రాజ్యాంగ సంస్థల నిర్వీర్యానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాలపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా కార్మిక చట్టాల సవరణకు, విదేశీ పెట్టుబడులకు వ్యతిరేకంగా కనీస వేతనాల అమలు కోసం , సంపదని వికేంద్రీకరించాలని జరిగే పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రాజ్యాంగపరిరక్షణ కోసం విద్వేషపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సంఘటితం చేయాల్సిన గురుతర బాధ్యత సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల దేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలులో హామీల అమలులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని వేగవంతం చేయాలని , గృహలక్ష్మి , సౌభాగ్య లక్ష్మి వంటి పథకాలను వేగంగా అమలు చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పక్షపాత బుద్ధిని ప్రదర్శించవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ , ధరూర్ మండల కార్యదర్శి మేకల నర్సింహ , రామకృష్ణ , కళ్యాణ్ ,వీరేష్ , దేవదాసు, బాలరాజు , రామాంజనేయులు , మహేష్ , శివ , అంజి పాల్గొన్నారు.

సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసరా పింఛన్ల కోసం 23, ధరణి సమస్యల పరిష్కారం కొసం 10 దరఖాస్తులతో పాటు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారానికి పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. జిల్లా నుంచి నీట్ పరీక్షలో ర్యాంకు సాధించిన కుమారి అక్షయను కలెక్టర్ అభినందించారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కుమారి యన్. అక్షయకు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించి ఎం బీ బీ ఎస్ సీటుకు అర్హత పొంది నందున ఆమెతో పాటు వారి కుటుంబ సభ్యులను కలెక్టర్ అభినందించారు. మునుముందు బాగా చదివి విజయా లను సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకా ంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'బడిబాట'



నవతెలంగాణ - ఉండవల్లి

విద్యాశాఖ ఆదేశాల మేరకు.. బడిఈడు పిల్లలు బడిలో చేర్పించాలని, విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ఈ నెల 6 నుంచి ప్రారంభమైన బడిబాట కొనసాగుతుంది. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్య తోనే దేశ అభివృద్ధి అని, ప్రతి కుటుంబంలో ప్రతి పిల్లవాడు చదువుకోవాలని కోరారు. మధ్యలో చదువు మానేసిన వారిని చదువుకునేందుకు అవకాశం ఉన్నదని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశా లలోనూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. బడిబాట కార్యక్రమాన్ని రెగ్యు లర్గా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో డ్రాపౌట్ పిల్లలు లేనందున 9 మంది పిల్లలు మాత్రమే చదువుకు దూరమైనట్లు తెలిపారు.ఆ కుటుంబంలోని పిల్లలకు చదువు నేర్పించేందుకు ఉపాధ్యాయులు స్థానిక అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రాపౌట్ లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్



నవతెలంగాణ - ఉండవల్లి

ప్రతి పిల్లవాడు చదువుకోవాలని, పనిలో పెట్టుకోకూడదని, డ్రాపౌట్ లేకుండా అధికారులు తగు చర్యలు తీసు కోవాలని మండల స్పెషల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ అన్నారు. సోమవారం మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు.. బడిబాట కార్యక్రమంలో భా గంగా పిల్లవాడు చదువుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి , మండల విద్యాధికారి శివప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆస్మా , పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ - ఇటిక్యాల

మండలంలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి గుడిలో పని చేస్తున్న అటెండర్ వెంకటేష్ (47) గుండె పోటుతో మృతి చెం దాడు. స్థానికుల కథనం మేరకు పట్టణానికి చెందిన వెంకటేష్ బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించేవాడని, అటెండర్ వెంకటేష్‌కు ఆకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చి గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం అటెండర్ వెంకటేష్ భార్య రమాదేవికి ఫోన్లో సమాచారం అందించారు. కుటుంబసభ్యులతో సంఘటన స్థలానికి ఆమె చేరుకొని మృతదేహాన్ని గద్వాల్‌కు తీసుకెళ్లారు. ఆయనకి భార్యతో పాటు కుమారుడు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ పౌరసరఫరాల సంస్థ , జీసీసీ హమాలీ ఎగుమతి దిగుమతి నూతన రేట్ల ఒప్పందానికై కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ సివిల్ సప్లై , జీసీసీ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సివిల్ సప్లై డీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలందరికీ, హాస్టళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు , మధ్యాహ్న భోజన నిర్వహించే పాఠశాలలకు నిత్యావసర సరుకులను చేరవేయడంలో సివిల్ సప్లై హమాలీలు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి కష్టాలకి తగిన ప్రతిఫలం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జీవో నెంబర్ 27 ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలోని పౌరాసరఫరాల శాఖ , జీసీసీ హమాలీ కార్మికులకు 2002- 23 సంవత్సరాల్లో జరిగిన రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్‌తో ముగిసిందనీ , గత నాలుగు ఒప్పందాలలో ప్రభుత్వ అధికారులు అంగీకరించిన ఈఎస్ఐ సౌకర్యం, జీసీసీ హమాలీ లకు పీఎఫ్ సౌకర్యం, మహిళా స్వీపర్లకు కనీస వేతనాలు నేటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2024-25 సంవత్సరాల ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న రూ.26ల నుంచి రూ.35లకు పెంచి వెంటనే ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై, జీసీసీ హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగి మరణిస్తే రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, హమాలీ సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని, కార్మికులందరికీ రెండు జతల యూనిఫాం, కుట్టు కూలీ రూ.1300 నుంచి 2000 రూపాయలకు పెంచాలని , దహన సంస్కారాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.20 వేల నుంచి 30 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలకు పైబడిన హమాలీ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలు చెల్లించాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మన జిల్లాలో కూడా దిగిపోయిన కార్మికులకు పీఎఫ్ చెల్లించాలని, చనిపోయిన వారికి పెండింగ్లో ఉన్న డెత్ క్లెయిమ్స్ చేయాలని, గత మూడు సంవత్సరాలగా పెండింగ్లో ఉన్న కుట్టుకూలి డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. హమాలీ గుర్తింపు కార్డులు ఉమ్మడి రాష్ట్రంతో పేరుతో ఉన్నాయని, వాటిని తెలంగాణ రాష్ట్రం పేరుతో హమాలీలకు కొత్త కార్డులు ఇవ్వాలన్నారు. కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి నూతన రేట్ల ఒప్పందానికి చర్చలు జరిపి గత ఒప్పందాలలో అంగీకరించిన తదితర సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవపాడు , అయిజ , అలంపూర్ , ,గద్వాల స్టాక్ పాయింట్ల నుంచి సివిల్ సప్లై యూనియన్ జిల్లా కోశాధికారి కే భీమన్న , జిల్లా సహాయ కార్యదర్శి బీ. శివకృష్ణ , నాయకులు రఫీ , వీరేష్ , టీ. నరేష్ అలిపిర శివ తదితరులు పాల్గొన్నారు.

'బడిబాట'లో భాగస్వాములు కావాలి

- ఎంపీడీవో చెన్నయ్య



గట్టు : పాఠశాలల ప్రారంభం దగ్గర పడుతుండటంతో బడిబాట షెడ్యూల్, మార్గదర్శకాలను పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన విడుదల చేశారు. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేయడం, అడ్మిషన్ల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా జూన్ 3 నుంచి 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బడిబాటను విజయవంతం చేయాలని గట్టు ఎంపీడీవో చెన్నయ్య అన్నారు. సోమవారం గట్టు మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ ఏడాది విద్యార్థుల నమోదుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. జూన్ 3 నుంచి 19 వరకు అన్ని గ్రామాల్లో బడిబాట నిర్వహించి విద్యార్థుల నమోదు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ కమిటీలు, అంగన్వాడీ టీచర్లు, బడిబాటలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరితా , ఎంఈఓ నర్సింహులు, ఏపీఎం సాంబశివుడు , ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్వైజర్, పంచా యతీ కార్యదర్శులు , సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లందొడ్డిలో..బడిబాట



గట్టు : మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్లందొడ్డి గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు పాఠశాలలో కల్పించే ఉచిత వసతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 5 మంది విద్యార్థులు 1వ తరగతిలో ప్రవేశం పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, రాముడు, సీ ఆర్ పీ రమేష్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు ఇందిర,ప్రమీల,పాఠశాలపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలి

- ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వర్షాకాలంలో వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డు ప్రమా దాల నివారణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ, పరిమిత వేగంతో జాగ్రత్తగా ప్రయాణించాలని చెప్పారు. ఈ సీజన్ లో డ్రైవింగ్ చేసే ముందు, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి పలు సూచనలు చేశారు. వాహనం టైర్ల గ్రిప్/థ్రెడ్ ను సంబంధిత నిపుణులతో చెక్ చేయించాలని, గ్రిప్ బాగోలేకపోతే వెంటనే టైర్లను మార్చుకోవాలన్నారు. టైర్ల గాలిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, వర్షంలో ప్రయాణిస్తున్నపుడు పరిమిత వేగంతో వెళ్లడం మంచిదన్నారు. వాహనం ఇంజిన్ కండిషన్ ఎలా ఉందో చెక్ చేసుకోవాలన్నారు. బ్రేక్స్ పాడ్స్, విండ్ స్క్రీన్ వైపర్ల కండిషన్ ఒకటికి రెండు సార్లు చెక్ చేయించడం మేలన్నారు. వాహనాల్లో ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అత్యవసర సమయాల్లో డయల్ 100 కి కాల్ చేసేలా మొబైల్/వాహనంలో స్పీడ్ డయల్ ఏర్పాటు చేసుకోవాన్నారు. దీంతో వెంటనే సాయం అందే వీలుంటుందని పేర్కొన్నారు. వర్షాకాల నేపథ్యంలో వాహనదారులు సరైన జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడాలన్నారు.

పాఠశాలల ప్రారంభంలోపు యూనిఫాంలను అందించాలి

- మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి



గట్టు : మండల కేంద్రంలోని విద్యార్థుల దుస్తులు కుట్టే కేంద్రాన్ని మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గట్టు మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల విద్యార్థులకు దుస్తులను ప్రతి జిల్లాకు పంపించారని, తెలంగాణ మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు. మహి ళా సంఘాలను అభివృద్ధి పథంలో దూసుకు పోవాలని ఉద్దేశంతో ఇలాంటివి ఎన్నో ఇంకా ప్రవేశపెట్టనున్నారన్నారు. రెండు మూడు రోజుల్లో పాఠశాలలు తెరుచుకొనున్నాయని, అంతవరకు విద్యార్థుల యూనిఫామ్‌లను పూర్తి చేయాలని ఐకేపీ వారికి సూచించారు. వారు కూడా రెండు మూడు రోజుల్లో పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాంబశివుడు, సీసీ జయకర్ , గట్టు మండలం మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోత, ఐకేపీ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల అందజేత



గట్టు : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు సీఈఆర్‌పీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు కుట్టిన స్కూల్ యూనిఫామ్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సోమవారం స్థానిక మండల మహిళా సమైక్య భవనంలో అందజేశారు. ఇప్పటివరకు 20 స్కూళ్లకు స్కూల్ యూనిఫామ్స్ అందించామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో సీసీలు జయ కర్, జ్యోతి, ఆంజనేయులు, సుదర్శన్, రామ కృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దోపిడీకి అడ్డగా.. ప్రైవేట్ ఆస్పత్రులు

- పీడీఎస్‌యూ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దోపిడీకి అడ్డగా.. మారుతున్న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేయాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీం పాషా డిమాండ్ చేశారు. బడుగు, బలహీన పేద మధ్యతరగతి వాళ్లను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఆస్పత్రులకు చికిత్సల నిమిత్తం వచ్చిన రోగుల నుంచి టెస్టుల పేర్లతో లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వైద్యం అందించకుండా గర్భిణులు, శిశువు మరణాలకు కారణమవుతున్నారని వాపోయారు. ఆస్పత్రులలో చనిపోయిన కుటుంబాలకు రాజకీయ నాయకులు అండదండలతో బాధిత కుటుంబ సభ్యులకు కొంత డబ్బులు ఇచ్చి ఇలాంటి సంఘటనలు బయటకు రాకుండా కప్పి పుచ్చే ప్రయత్నాలు చేస్తున్నా యన్నారు. నెల రోజుల వ్యవధిలో రెండు సంఘటనల్లో జరిగిన ఇద్దరు శిశువులు మృతి చెందారన్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో జననాల కన్నా మరణాల సంఖ్య ఎక్కువ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనలకు కారణమైన ఆస్పత్రులను సీజ్ చేసి జోగులాంబ గద్వాల జిల్లా ప్రజల ప్రాణాలను ,శిశు మరణాలను అరికట్టాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేని పక్షంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.